

రైతుల కోసం న్యాయస్థానం తలుపు తడతా : రేవంత్ రెడ్డి

మన తెలంగాణ/ హైదరాబాద్ : రాష్ట్ర ప్రభుత్వం ఎంతో మంది రైతులకు అన్యాయం చేస్తోందని, వారందరికీ తాము అండగా ఉంటామని, అవసరమైతే న్యాయస్థానం తలుపుతట్టి వారికి న్యాయం జరిగేలా చూస్తామని టిడిపి తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రేవంత్ రెడ్డి ఒక మహిళా రైతును ఓదారుస్తూ అన్నారు. బుధవారం టిడిపి కేంద్ర కార్యాలయానికి వచ్చిన ఓ నిర్వాసిత మహిళ తమ గోడును వెళ్ళ బోసుకుంటూ కన్నీరు పెట్టింది. దీనికి స్పందించిన రేవంత్ పై విధంగా స్పందించారు. నల్లగొండ జిల్లా నాంపల్లి మండలం లింగోటం గ్రామ పంచాయతీ పరిధిలోని లక్ష్మణాపూర్ గ్రామానికి చెందిన రైతులు సదరు మహిళతో పాటు టిడిపి రాష్ట్ర నేతలను కలిశారు. ఈ సందర్భంగా వారు డిండి ఎత్తిపోతల పథకానికి సంబంధించి కిష్టరాంపల్లి రిజర్వాయర్‌లో తమ గ్రామానికి చెందిన 800 ఎకరాల భూమి ముంపునకు గురవుతోందని, దీనికి నష్టపరిహారం ఇవ్వడంలో తమకు అన్యాయం జరుగుతోందని మొరపెట్టుకు న్నారు. తమకు న్యాయం చేయాలని వారు నేతలను కోరారు.

వచ్చే దసరాకు యాదాద్రి గర్భగుడిలో దర్శనం

● **పనులు పూర్తి చేసేందుకు అధికారుల కసరత్తు**

మన తెలంగాణ/ హైదరాబాద్ : దేశంలోనే అత్యంత అద్భుత ఆధ్యాత్మిక కేంద్రంగా 'యాదాద్రి' (యాదగిరి గుట్ట)ని తీర్చిదిద్దాలన్న ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్ రావు ఆశయం మేరకు పనులను వేగవంతం చేసిన విష యం విదితమే. వందలాది కోట్ల రూపాయల ఖర్చుతో ప్రారంభించిన ఈ ఆలయ అభివృద్ధి పనులు శరవేగంగా జరుగుతున్నాయి. రానున్న 2017 దసరా పండుగకు నూతనంగా నిర్మించే ఆలయంలోని గర్భగుడి లో భక్తులు స్వామివారిని దర్శించునే విధంగా పనులు పూర్తి చేయాలని ముఖ్యమంత్రి అంతరంగికంగా ఇచ్చిన ఆదేశాల మేరకు అధికారులు సమాయత్తమవుతున్నట్లు సమాచారం. గత మూడు రోజుల క్రితం సిఎం ఆలయ నిర్మాణ పనులపై అధికారులతో సమీక్షించారు. స్వామి వారి గుట్టకు ఎదురుగా ఉన్న గుట్టలపై దశావతార మూర్తులను ప్రతిష్టించడం ద్వారా యాదాద్రికి మరింత శోభను సమకూర్చేందుకు ఇప్పటికే నిర్ణయం తీసుకోగా, ఆయ గుట్టలపై చదును చేసే పనులు వేగ వంతంగా జరుగుతున్నాయి. తొలివిడతలో ప్రభుత్వం ఇప్పటికే సేకరిం చిన 2 వేల ఎకరాల ప్రభుత్వ భూములతోపాటు ప్రైవేటు భూ ములను సైతం ప్రభుత్వం కొనుగోలు చేసింది. ఇలా సేకరించిన మొత్తం 2,500 ఎకరాల్లో అంద మైన కాటేజీలు, విశాలమైన రోడ్లు పార్కులు, నిర్మించనున్నారు. ఆలయానికి చెందిన పలు నిర్మాణాల కోసం రాయగిరి వద్ద తథాగతుని విగ్రహం తొలిచిన కొండ నుండే రాతిని సేకరిస్తున్నారు. అయితే ఆయా పనులతోపాటు ప్రధాన ఆలయ ప్రహరి నిర్మాణాలకు కొంత ఆలస్యం జరిగినా గర్భగుడిని మాత్రం 2017 దసరాకు పూర్తి చేసేలా పనులు ముమ్మరం చేయనున్నారని చెపుతున్నారు. గర్భగుడి నిర్మాణం అనుకుంటున్న మేరకు పూర్తి అయితే వెంటనే మంచి ముహూర్తంలో స్వామి వారిని పునః ప్రతిష్టించి భక్తులకు అందుబాటులోకి తేవాలన్న సంకల్పంతో ఉన్నట్లు చెబుతున్నారు. అనంతరం స్వామి దర్శనం కోసం భక్తులు గుట్టపైకి చేరుకునేందుకు ప్రస్తుతం ఉన్న రహదారిని పునర్నిర్మించేందుకు సమాయత్తమవుతున్నారు. గుట్ట పై నుంచి కిందకు దిగేందుకు ఇప్పటికే మొదలు పెట్టిన నూతన రహదారి పనులు మరింత వేగవంతం చేసి భక్తులకు ఎటువంటి ఇబ్బందులు ఏర్పడకుండా చర్యలు చేపట్టనున్నట్లు సమాచారం. రాయగిరి నుంచి యాదగిరి గుట్టకు వెళ్ళే 4 వరుసల రహదారి పనులు కొలిక్కి వస్తున్నాయి. యాదగిరి గుట్ట పట్టణానికి సమీపంలో ఉన్న చెరువు వద్ద బ్రిడ్జి నిర్మాణం కొంత నత్తనడకన సాగుతున్నట్లు సమాచారం. దీన్ని కూడా అత్యంత వేగంగా పూర్తి చేయడం ద్వారా రహదారిలో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టే పనులు ముమ్మరం చేయనున్నట్లు అధికార వర్గాల ద్వారా తెలిసింది.

రాష్ట్ర పారిశ్రామిక ప్రాజెక్టులకు సహకరిస్తాం

● **డిఐపిపి కార్యదర్శి రమేష్ అభిషేక్**

మన తెలంగాణ / హైదరాబాద్: పెట్టుబడులకు అనుకూల వాతావరణాన్ని తెలంగాణ రాష్ట్రం సృష్టించిందని కేంద్ర డిఐపిపి కార్యదర్శి రమేష్ అభిషేక్ అభినందించారు. హైదరాబాద్ ఫార్మా సిటీతో పాటు ప్రభుత్వ ప్రతిపాదిత మెదక్ నిమ్జ్, వరంగల్ టెక్స్‌టైల్ పార్కు, డ్రై పోర్టులు, ఇండస్ట్రియల్ కారిడార్ల అంశంపై హైదరాబాద్‌లో ఐటిసి కాకతీయ హోటల్‌లో ఆయన రాష్ట్ర పరిశ్రమల శాఖ ఉన్నతాధికారులతో సమావేశం అయ్యారు. ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి రాజీవ్ శర్మ, పరిశ్రమలశాఖ ముఖ్య కార్యదర్శి అరవింద్ కమార్, పరిశ్రమల శాఖ కమిషనర్ మాణిక్ రాజ్ తదితరులతో ఆయన పలు అంశాలపై చర్చించారు. రాష్ట్రంలో పరిశ్రమల శాఖ ద్వారా చేపడుతున్న అన్ని ప్రాజెక్టులకు కేంద్రం వైపు నుండి సంపూర్ణ సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. హైదరాబాద్ ఫార్మాసిటీ, మెదక్ నిమ్జ్‌లకు కేంద్ర ప్రభుత్వం తప్పకుండా అండగా ఉంటుందని రమేష్ అభిషేక్ తెలిపారు. వరంగల్ జిల్లాలో ప్రతిపాదిత ఇంటిగ్రేటెడ్ టెక్స్‌టైల్ పార్కు ఏర్పాటు అంశాన్ని సిఎస్ రాజీవ్ శర్మ ప్రత్యేకంగా ప్రస్తావించారు. దీనికి రమేష్ అభిషేక్ సమాధానం చెబుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదిత టెక్స్‌టైల్ రంగ పరిశ్రమ వృద్ధికి తప్పకుండా సహకరిస్తామన్నారు. తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న నూతన పారిశ్రామిక విధానం టిఎస్ ఐపాస్‌ను ప్రశంశించారు.

వీడియో కాన్ఫరెన్స్ నిర్వహిస్తున్న ఎంవి రెడ్డి

జిల్లాలకు సిబ్బంది విభజనలో జాగ్రత్తలు

మన తెలంగాణ / హైదరాబాద్ : పరిపాలనా సౌలభ్యం కోసమే చిన్న జిల్లాల ఏర్పాటు అవుతున్నాయని, కొత్త జిల్లాలకు సిబ్బంది విభజనలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఎస్‌సి కార్పొరేషన్ విసి అండ్ ఎండి డా॥ ఎంవి.రెడ్డి సూచించారు. జిల్లాల పునర్వ్యవస్థీకరణ, ఎస్‌సి. అభివృద్ధి శాఖ ద్వారా అమలవుతున్న కార్యక్రమాలపై ఆయన బుధవారం సచివాలయం నుండి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. నిరుపేద దళితులకు 3 ఎకరాల భూమి పంపిణి కార్యక్రమం, ఆర్థిక సహాయం పథకాలపై ఈ సందర్భంగా ఆయన జిల్లా అధికారులను అడిగారు. సంక్షేమ హాస్టళ్ల లో విద్యార్థుల ప్రతిభను ఎప్పటికప్పుడు సమీక్షించాలని ఆయన కోరారు.

ఆలయ పాలకమండళ్లకు పైరవీల జోరు

మన తెలంగాణ/ హైదరాబాద్

రాష్ట్రంలో వివిధ జిల్లాల్లోని 22 దేవాలయాలకు పాలకమండళ్లను ఏర్పాటు చేయాలని దేవాదాయ శాఖ నిర్ణయించింది. ఈ మేరకు ఈనెల 10వ తేదీ వరకు దరఖాస్తులు చేసుకోవాలని ఆ శాఖ కోరింది. గత నెల 30వ తేదీన జరిగిన ఒక రోజు అసెంబ్లీ సమావేశంలో దేవాదాయ శాఖ చట్టాన్ని సవరించి ఆమోదించారు. సాలీనా రూ. 25 లక్షల నుండి కోటి రూపాయల ఆదాయనికి చేరుకున్న దేవాలయాలకు పాలకమండళ్లను నియమించనున్నారు. అయితే దేవాదాయ చట్టం 30/87, 33/2007 చట్టాల్లో చేసిన మార్పులననుసరించి గతంలో తొమ్మిదిగా ఉన్న సభ్యుల సంఖ్య చట్ట సవరణ అనంతరం 14కు చేరింది. ఇలా ఆదాయం పెరిగిన జిల్లాల్లో హైదరాబాద్ 11 ఆలయాలతో తొలిస్థానంలో ఉండగా, మిగతా 11 ఆలయాలు నల్లగొండ, కరీంనగర్, మహబూబ్ నగర్, మెదక్, ఆదిలాబాద్ జిల్లాలు ఉన్నాయి. గత కొంత కాలంగా నామినేటెడ్ (ప్రభుత్వంచే నియమింపబడే) పోస్టులన్నింటినీ త్వరితగతిన భర్తీ చేయాలన్న సంకల్పంతో ఉన్న అధికార టిఆర్ఎస్ ఇప్పటికే రాష్ట్రంలోని పలు మార్కెట్ యార్డులకు చైర్మన్‌ల నియామకాలను ముమ్మరం చేసింది. ఇదే కోవలో ఆలయ చైర్మన్, సభ్యుల నియామకాలకు తెరలేపడంతో పైరవీలు మొదలయ్యాయి. ఈ దశలో 22 ఆలయాలకు పాలకవర్గాలను నియమించనున్నట్లు ప్రకటన వెలువడడంతో పైరవీల జోరు ఊపందుకుంది. ఆయా జిల్లాల్లో మంత్రులు, ఎంపిలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల హితులు, సన్నిహితులు తమకే చైర్మన్ పదవి కావాలంటూ పైరవీలు పెద్ద ఎత్తున పైరవీలు చేస్తున్నట్లు చెబుతున్నారు. అధికార పార్టీకి చెందిన వారికే ఈ పదవులు దక్కే అవకాశం ఉండడంతో ఇతర పార్టీల ఛోటా మోటా నేతలు దరఖాస్తు చేసుకునేందుకే వెనకాడుతున్నారు. దరఖాస్తుల స్వీరణ పూర్తయిన అనంతరం తమ వద్దకు వచ్చిన దరఖాస్తులను దేవాదాయ శాఖమంత్రి ఇంద్రకరణ్ రెడ్డికి, ఆ తదుపరి సిఎంకు పరిశీలన నిమిత్తం పంపే అవకాశం ఉందంటున్నారు. కాగా, ఈనెల 10వ తేదీ అనంతరం గానీ ఏ ఆలయానికి ఎన్ని దరఖాస్తులు వచ్చాయన్నది ఇదమిద్ధంగా చెప్పలేమని అధికారులు వెల్లడిస్తున్నారు. దేవాదాయ శాఖ లెక్కల ప్రకారం కోటి రూపాయల ఆదాయనికి చేరుకున్న ఆలయాల జాబితాను పరిశీలిస్తే.. సికిందరాబాద్‌లోని వెంకటేశ్వర పెరుమాళ్ దేవాలయ, గుడి మల్కాపూర్ వెంకటేశ్వర స్వామి దేవాలయం, సీతారాంబాగ్‌లోని శ్రీ సీతారామ మహారాజ సంస్థాన్, వివేక్‌నగర్ శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం, కుషాయిగూడలోని పద్మావతి వెంకటేశ్వరస్వామి ఆలయం, కాచిగూడ తుల్జా భవన్ ధర్మశాల, అమీర్‌పేట శ్రీ హనుమాన్ దేవాలయం, ఎస్‌పి రోడ్‌లోని వీర హనుమాన్ ఆలయం, బేగంపేట కట్టమైసమ్మ దేవాలయం, సికింద్రాబాద్ సోమ సుందరం వీధి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయం, సనత్‌నగర్ హను మాన్ దేవాలయం, ఆదిలాబాద్ మహా పోచమ్మ ఆలయం, వలిగొండ మత్స్యగిరి లక్ష్మీనరసింహ స్వామి ఆలయం, కరీంనగర్ వీరభద్ర స్వామి ఆలయం, ఓదెల మల్లిఖార్జున స్వామి ఆలయం, మహబూబ్ నగర్‌లోని మైసమ్మ దేవాలయం, జడ్చర్ల శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవాలయం, బీచుపల్లి శ్రీ వీరాంజనేయ స్వామి ఆలయం, జిన్నారం వీరభద్ర స్వామి ఆలయం, మెదక్‌లోని గణేశ్ ఆలయం, సిద్ధిపేట వెంకటేశ్వర స్వామి ఆలయం, నల్లగొండలోని ఎల్లమ్మ దేవాలయాలు ఉన్నాయి.

లావోస్‌కు చేరిన ప్రధాని: ఆసియాన్‌తో చర్చలు

వియన్నైన్: భారత ప్రధాని నరేంద్ర మోడీ బుధవారం లావోస్‌కు చేరుకున్నారు. ఇక్కడ జరిగే ఆసియాన్ – ఇండియా, ఈస్ట్ ఆసియా సదస్సుకు హాజరవుతారు. భారతదేశం వ్యూహాత్మకంగా ఆగ్నేయాసియా ప్రాంతంలో వాణిజ్య, భద్రతా సంబంధాలను పటిష్టం చేసుకునేందుకు నేతలతో చర్చిస్తారు. రెండు రోజుల పాటు లావోస్‌లో పర్యటన జరిపే మోడీ రాజధానికి చేరుకోగానే తొలుత జపాన్ ప్రధాని షింజో అబేతో చర్చలు జరిపారు. మిగిలిన దేశాల నేతలతో కూడా సదస్సుల నేపథ్యంలో చర్చిస్తారు. దౌత్య ప్రక్రియలో భాగంగా ప్రధాని మోడీ రెండు రోజుల పాటు లావోస్‌లో పర్యటించేందుకు చేరుకున్నారని విదేశాంగ మంత్రిత్వశాఖ ప్రతినిధి వికాస్ స్వరూప్ ట్వీట్ చేశారు. సభ్య దేశాల అధినేతలకు ఆతిథ్య దేశం లావోస్ బ్రహ్మాండమైన విందు ఏర్పాటు చేసింది. తరువాత ప్రధాని మోడీ లావోస్ ప్రధాని థోంగ్లౌన్ సిసోలిత్‌తో చర్చలు జరిపారు. ఉగ్రవాదం, తీర ప్రాంత భద్రత, విపత్తు నిర్వహణ, ప్రాంతీయ సమగ్ర ఆర్థిక భాగస్వామ్యం, ఆసియా–పసిఫిక్ ఆర్థిక సహకార సంస్థలో (ఎపిఇసి) సభ్యత్వం వంటి పలు అంశాలు ఈ సందర్భంగా ప్రస్తావనకు వచ్చాయి. 21 దేశాల ఎపిఇసిలో సభ్యత్వం కోసం భారతదేశం యత్నిస్తోంది. ఆసియాన్ – ఇండియా సదస్సుకు వెళ్లే ముందు ప్రధాని మోడీ తరపున దేశ రాజధాని ఢిల్లీలో ఓ అధికారిక ప్రకటన వెలువరించారు. ఇందులో ఆసియాన్ భారతదేశ తూర్పు దేశాల సానుకూల విధాన ప్రక్రియలో కీలకమైన భాగస్వామ్యం అని మోడీ తెలిపారు.

KREBS BIOCHEMICALS & INDUSTRIES LTD
CIN:L24110AP1991PLC103912
Regd off. Kothapalli (v), Kasimkota(m), Anakalapalli, Vishakapatnam- 531031
Corp Off. Plot No.34, 8-2-577/B, 3rd Floor, Maas Heights, Road no.8, Banjara Hills, Hyderabad- 500034
E-mail- com_sec@krebsbiochem.com,
Tel: 040-66808040 Fax: 040-66037755
Website: krebsbiochem.com

NOTICE

Notice is hereby given pursuant to Regulation 47 read with Regulation 29 and 33 of SEBI (Listing Obligations and Disclosure Requirements) Regulations, 2015 that a meeting of the Board of Directors of Krebs Biochemcials & Industries Limited is scheduled to be held on Wednesday, 14th day of September, 2016 at Hotel Katriya, Somajiguda, Hyderabad-500082 at 12:00 Noon to consider and approve interalia the audited financial results for the quarter ended 30th June, 2016 and any other matter as permitted by the Chair.

The details will be available at www.bseindia.com where the Company's shares are listed and the company's website krebsbiochem.com.

By Order of the Board of
Krebs Biochemicals & Industries Limited
Sd/-
Haritha Varanasi
Company Secretary

Place : Hyderabad
Date : 07.09.2016

ఫిర్యాదులు బహిర్గతం చేయాల్సిందే

- **డి.కె.అరుణ డిమాండ్**
- **కక్షతోనే గద్వాల జిల్లాను ప్రకటించడం లేదు**



మన తెలంగాణ/ హైదరాబాద్ : కొత్త జిల్లాల ఏర్పాటు ప్రక్రియలో ఏ ఒక్క చోటైనా గ్రామసభలు జరిపారా అని ఎంఎల్‌ఏ డి.కె.అరుణ అని ప్రశ్నించారు. బుధవారం సిఎల్‌పి కార్యాలయంలో ఏర్పా టు చేసిన విలేకరుల సమావేశంలో మాజీ ఎంపి మల్లు రవితో కలిసి ఆమె మాట్లాడారు. కొత్త జిల్లాల ఏర్పాటుపై ముఖ్యమంత్రి జిల్లా కలెక్టర్లతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో గద్వాల జిల్లా ఏర్పాటుకు సంబంధించి ఒకే వ్యక్తి నుంచి 6వేల విజ్ఞప్తులు వచ్చాయని, వాటిని తిరస్కరిస్తున్నట్లు వచ్చిన వార్తల పట్ల తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. వీటన్నింటినీ బహిర్గతం చేయాలని, వాటిపై ఉన్న చిరునామాలకు వెళ్లి అభిప్రాయాలను తెలుసుకోవాలని ఆమె డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి వ్యాఖ్యలు సరైనవి కావని, ఒకే వ్యక్తి ఆన్‌లైన్‌లో ఆరు వేల విజ్ఞప్తులు చేయడం సాధ్యమేనా అని అడిగారు. సిఎం వైఖరి గద్వాల జిల్లాను కోరుతున్న ప్రజల ఆత్మగౌరవాన్ని, ఆత్మాభిమానాన్న దెబ్బతీసేట్లుగా ఉందన్నారు. ముసాయిదా ప్రతిపాదనలపై అభ్యంతరాల స్వీకరణ అనేది తూతూ మంత్రపు చర్యగానే ఉన్నదనడానికి ఇదే నిదర్శనమన్నారు. గద్వాలపై ఎందుకింత కక్ష బూనారో అన్నది సిఎంకే తెలియాలని, గద్వాల జిల్లా డిమాండ్‌ను ఎంత అణగదొక్కాలనుకుంటే, ప్రజల్లో అంత సెంటిమెంట్ పెరుగుతున్న విషయాన్ని గమనించాలని సూచించారు. గద్వాల జిల్లాను రాజకీయాల కోసమే అడుగుతున్నారన్న విమర్శలపై స్పందిస్తూ, రాజకీయం కాకుంటే, జిల్లాల విభజన ఎందుకు చేస్తున్నారో చెప్పాలని నిలదీశారు. రాష్ట్రంలో పరిమిత సంఖ్యలో, శాస్త్రీయంగా, హేతుబద్ధంగా కొత్త జిల్లాలను ఏర్పాటు చేస్తే పెద్దగా ఆందోళనలు వచ్చేవికావని, కానీ పప్పు బెల్లాలు పంచినట్లుగా ప్రభుత్వం జిల్లాలను పంచడాన్ని ప్రశ్నించకుండా ఎలా ఉంటారన్నారు. ప్రభుత్వం ఒకవైపు ముసాయిదా ప్రతిపాదనలు అంటూనే, మరోవైపు వాటికి సంబంధించిన ఏర్పాట్లకు నిధులు కేటాయించండం చూస్తే, ఏకపక్ష వైఖరి తేటతెల్లం అవుతోందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఒకే రోజు సమగ్ర కుటుంబ సర్వే చేయించగలిగిన ప్రభుత్వం, జిల్లాల ఏర్పాటుపై కూడా ప్రజాభిప్రాయ సేకరణ ఎందుకు చేయడం లేదో చెప్పాలన్నారు. మంత్రి తలసాని శ్రీనివాసయాదవ్ అధికార గర్వంతో మాట్లాడుతున్నారని, ఇలాంటి వ్యాఖ్యలతో గ్రామాల్లో ప్రజల మధ్య విద్వేషాలు పెరిగిపోతాయని, అటువంటి పరిస్థితులకు ఆయనే బాధ్యత వహించాలని మల్లురవి హెచ్చరించారు. ఇకనైనా ఇలాంటి వ్యాఖ్యలకు ఫుల్‌స్టాప్ పెట్టకపోతే, కాంగ్రెస్ వారు ఉపేక్షించబోరన్నారు.

నీట్ ర్యాంకర్లకు 12న గీతం వర్శిటీ ఎంబిబిఎస్ అడ్మిషన్లు

మన తెలంగాణ / హైదరాబాద్ : నీట్ ర్యాంకర్లకు ఈనెల 12న గీతం విశ్వవిద్యాలయంలో ఎంబిబిఎస్ అడ్మిషన్లు నిర్వహించనున్నారు. గీతం వర్శిటీకి అనుబంధంగా ఉన్న వైద్య కళాశాలల్లో 2016–17 విద్యా సంవత్సరానికి గాను ఎంబిబిఎస్ కోర్సుకు అడ్మిషన్లు నిర్వహించనున్నట్లు గీతం విసి ఎంఎస్. ప్రసాద రావు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. నీట్ (యుజి–2016)లో లభించిన ర్యాంకు ఆధారంగా ఈ ప్రక్రియను పూర్తి చేస్తారు. గత నెలలో గీతం విశ్వవిద్యాలయం విడుదల చేసిన ప్రకటనకు స్పందనగా దరఖాస్తు చేసుకున్న విద్యార్థుల మెరిట్ లిస్టును గీతం వెబ్‌సైట్ www.gitam.eduలో ఉంచినట్లు ఆయన తెలిపారు. అర్హులైన విద్యార్థులు కాల్‌లెటర్లను వెబ్ సైట్ నుండి డౌన్‌లోడ్ చేసుకోవాలని కోరారు. కాగా ఎంబిబిఎస్ కోర్సుల్లో ప్రవేశాలకు ఈ నెల 12న విశాఖలో అడ్మిషన్ కౌన్సెలింగ్ నిర్వహిస్తామని చెప్పారు. సెప్టెంబర్ 14 నుండే వీరికి తరగతులు కూడా ప్రారంభమవుతాయన్నారు.



జిఎస్ఎల్‌వి ద్వారా శాటిలైట్‌కు కౌంట్‌డౌన్

చెన్నై : జిఎస్ఎల్‌వి – ఎఫ్ 05 వాహకనౌక ద్వారా వాతావరణ అధునాతన ఉపగ్రహం ఇన్సాట్ – 3 డిఆర్ ప్రయోగానికి కౌంట్ డౌన్ ఆరంభం అయింది. భారత అంతరిక్ష పరిశోధనా కేంద్రం (ఇస్రో)కు ఇది మరో ప్రతిష్టాత్మక ప్రయోగం కానుంది. 29 గంటల కౌంట్‌డౌన్ శ్రీహరికోటలోని ప్రయోగ వేదిక నుంచి ఉదయం 11.10 గంటలకు ఆరంభం అయింది.

తెలంగాణ ప్రభుత్వము
రహదారులు & బిల్డింగ్స్ శాఖ
ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్రకటన

NIT NO. 37/EE(R&B)/CBD/DB/HD/e-proc/16-17/840, తేది : 06.09.2016.
హైదరాబాద్ ప్రభుత్వ క్వార్టర్లలో కొన్ని సివిల్ మరియు శానిటరీ పనుల కొరకు ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్లాట్ ఫారం ద్వారా టెండర్లు కోరబడుతున్నవి. ఇసివి మొత్తము : రూ.4,74,240/-, డౌన్‌లోడ్ ప్రారంభ తేది : 06.09.2016న మ.3.00 గం.ల నుండి, డౌన్‌లోడ్ ముగింపు తేది : 16.09.2016న మ.3.00 గం.ల వరకు, బిడ్ తెరుచు తేది : 16.09.2016న మ.3.30 గం.ల నుండి టెలిఫోన్ నం.లు : 040-23391806, మెయిల్ : ee_rnb_cbdhyd@yahoo.co.in, తదుపరి వివరముల కొరకు http://www.eprocurement.gov.in/ వద్ద దర్శించవలెను.
సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, (ఆర్ & బి) సెంట్రల్ బిల్డింగ్స్, డివిజన్, హైదరాబాద్.
DIPR RO No.1289/CL/Advt/1/1/2016-17, Dt : 07/09/2016

KREBS BIOCHEMICALS & INDUSTRIES LIMITED
(CIN-L24110AP1991PLC103912)
Regd. Office: Kothapalli (V), Kasimkota (M), Anakapalli, Vishakapatnam(D), Andhra Pradesh- 531031
Corp Office: 8-2-577/B, Plot No.34, 3rd Floor, Maas Heights, Road No.8, Banjara Hills, Hyderabad-500034
Tel: 040-66808040, Website: www.krebsbiochem.com,
email- com_sec@krebsbiochem.com

NOTICE OF 24th ANNUAL GENERAL MEETING, BOOK CLOSURE AND E-VOTING INFORMATION

NOTICE is hereby given that the 24th Annual General Meeting of the members of the Company will be held on Thursday, 29th day of September, 2016 at 3:30 PM at S R Gardens, Kothapalli (V), Kasimkota (M), Anakapalli, Vishakapatnam(D), Andhra Pradesh – 531031 to transact the business as set out in the notice which has already been emailed on 2nd September, 2016 and dispatched on 6th September, 2016 to the members along with the Annual Report and Accounts for the period ended 31st March, 2016 at their registered email addresses/ addresses.

NOTICE is hereby given that the Register of Members and Share Transfer Books will remain closed from Thursday, 22nd September, 2016 to Thursday, 29th September, 2016 (both days inclusive) for the purpose of Annual General Meeting.

Pursuant to Section 108 of the Companies Act, 2013 read with Rule 20 of the Companies (Management and Administration) Rules, 2014, the Company is providing e-voting facility as provided by M/s Karvy Computershare Private Limited at the links https://evoting.karvy.com to its members in respect of the businesses set out in the Notice to the AGM.

The e-voting shall commence from Monday, 26th September 2016 at 09:00 AM (IST) and shall end on Wednesday, 28th September, 2016 at 05:00 PM (IST). The e-voting is not allowed beyond the prescribed time. Members holding shares as on the cut-off date 22nd September, 2016 may cast their votes by electronic means.

In case any queries members may refer to the Help and FAQs section available in the karvy website www.evoting.karvy.com. You may also mail your queries relating to e-voting to evoting@karvy.com.

Shareholders and all other persons concerned be and are hereby requested to take note of the above and lodge the share transfer deeds duly executed and notify the change in address/bank mandate, if any. In case of physical holding with the Registrar and Share Transfer Agents, Karvy Computershare Private Limited, Karvy Selenium Towers, Financial District, Nanakramguda, Gachibowli, Serlingampalli, Hyderabad- 500032 and in case of demat holding, with the depository participant on or before Thursday, 22nd September, 2016.

By order of the Board
For Krebs Biochemicals & Industries Limited
Sd/-
Place : Hyderabad Haritha Varanasi
Date : 07.09.2016 Company Secretary

B2B సాఫ్ట్‌వేర్ టెక్నాలజీస్ లిమిటెడ్
రిజిస్టర్డ్ ఆఫీస్ : 3వ & 4వ అంతస్తు, ఎవిఆర్ టవర్స్, 6-3-1112, వెస్ట్‌సైడ్ షోరూం వెనుక, సోమాజీగూడ సర్కిల్ దగ్గర, బేగంపేట్, హైదరాబాద్-500016.
ఫోన్ : 040-23372522, 23375926, ఫ్యాక్స్ : 040-233223285
Email Id : investorservice@b2bsoftech.com, Website : www.b2bsoftech.com
CIN: L72200TG1994PLC018351

22వ వార్షిక సాధారణ సమావేశము యొక్క ప్రకటన, బుక్ క్లోజర్ మరియు రిమోట్ ఇ-ఓటింగ్ సమాచారం

ఈ నోటీసు ద్వారా తెలియజేయడమేమనగా బి2బి సాఫ్ట్‌వేర్ టెక్నాలజీస్ లిమిటెడ్ వారి 22వ వార్షిక సాధారణ సమావేశం 30 సెప్టెంబర్, 2016 శుక్రవారం ఉ.10.30 గం.లకు కంపెనీ యొక్క రిజిస్టర్డ్ ఆఫీస్ అనగా రిజిస్టర్డ్ ఆఫీస్ :3వ & 4వ అంతస్తు, ఎవిఆర్ టవర్స్, 6-3-1112, వెస్ట్‌సైడ్ షోరూం వెనుక, సోమాజీగూడ సర్కిల్ దగ్గర, బేగంపేట్, హైదరాబాద్-500016నందు జరుగునట్లుగా నిర్ణయించి వ్యాపార లావాదేవీల ప్రయోజనార్థం తేది : 13 ఆగష్టు 2016 నోటీసులో తెలిపిన విధంగా కంపెనీ యొక్క సభ్యులందరికీ కంపెనీల చట్టం, 2013లోని సెక్షన్ 102(1) ప్రకారం పరిశీలిస్తూ నోటీసులో తెలిపిన ప్రత్యేక వ్యాపార ఐటమ్స్‌కు సంబంధించి స్టేట్‌మెంట్స్‌తో కూడా సభ్యులందరికీ విడివిడిగా పంపడమైనది. వార్షిక సాధారణ సమావేశం యొక్క నోటీసు, 2015-16 ఆర్థిక సంవత్సరపు రిపోర్టు మరియు సభ్యుల యొక్క హాజరు స్లిప్పులు మొదలగునవి అనుమతించే పద్ధతిలో భౌతికముగా 06 సెప్టెంబర్, 2016 నాటికి పంపడమైనది.

వార్షిక సాధారణ సమావేశంలో తెలిపిన తీర్మానంకు సంబంధించి రిమోట్ ఇ-ఓటింగ్ ద్వారా (వార్షిక సాధారణ సమావేశం యొక్క వేదిక నుండి కాకుండా ఇతర ప్రదేశమునుండి ఓటు వేయు సదుపాయం) మరియు ఈ-ఓటింగ్ ద్వారా లేదా కంపెనీల చట్టం, 2013లోని కంపెనీల యొక్క రూల్ 20తో చదువబడు సెక్షన్ 108 లోని నిబంధనలను అనుసరించి బ్యాలెట్ ద్వారా, సెబి (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ & డిస్క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్, 2015లోని రెగ్యులేషన్ 44 ప్రకారము సవరించినట్లుగా బ్యాలెట్‌ద్వారా ఓటు వేయవచ్చును. కంపెనీ యొక్క బోర్డు డైరెక్టర్లు సెంట్రల్ డిపాజిటరీ సర్వీసెస్ లిమిటెడ్ (సిడిఎస్ఎల్) వారి ఏజెన్సీని ఈ-ఓటింగ్ ప్లాట్‌ఫారం సదుపాయంకొరకు నియమించుటకు నిర్ణయించడమైనది. వార్షిక సాధారణ సమావేశం యొక్క నోటీసు కంపెనీ యొక్క వెబ్‌సైట్ అనగా www.b2bsoftech.com మరియు సిడిఎస్ఎల్ వారి వెబ్‌సైట్ అనగా http://evotingindia.com నందు కూడా లభ్యమగును.

రిమోట్ ఇ-ఓటింగ్ సదుపాయం 27 సెప్టెంబర్, 2016 ఉ.గం.9.00లకు (భారత కాలమానం ప్రకారము) ప్రారంభమై 29 సెప్టెంబర్, 2016 సా. గం.5.00లకు (భారత కాలమానం ప్రకారము) ముగియును. 29 సెప్టెంబర్, 2016 సా. గం.5.00ల తర్వాత ఓటింగ్‌కు అనుమతించబడదని గమనించవలెయును. సభ్యుల యొక్క రిజిస్టర్‌యందు పేరు నమోదైన సభ్యులందరూ / యజమానిగా ప్రయోజనం పొందుతున్న డిపాజిటరీలు కటాఫ్ తేదీ అనగా 22 సెప్టెంబర్, 2016 నాటికి సభ్యులుగా ఉన్నవారందరూ రిమోట్ ఇ-ఓటింగ్ సదుపాయమును వినియోగించుకోవచ్చును లేదా వార్షిక సాధారణ సమావేశం నందు బ్యాలెట్ పేపరు ద్వారా కూడా ఓటు వేయవచ్చును.

కంపెనీ యొక్క షేర్లు కలిగిన ఎవరైనా వ్యక్తి మరియు ఎజిఎం నోటీసు పంపిన తర్వాత కూడా సభ్యులైన వ్యక్తులు మరియు కటాఫ్ తేదీ అనగా 22 సెప్టెంబర్, 2016 నాటికి షేర్లు కలిగిన వారు helpdesk.evoting@cdslindia.comకు ఇ-మెయిల్ ద్వారా అభ్యర్థన పంపి యూజర్ నేమ్ మరియు పాస్‌వర్డ్ పొందవచ్చును. లేదా 022-22723333కు కాల్ చేయవచ్చును. ఒకవేళ సిడిఎస్ఎల్‌నందు అంతకుముందే రిజిస్టర్ అయిన సభ్యులయితే అతనికి ప్రస్తుతమున్న యూజర్‌ఐడి పాస్‌వర్డ్ ద్వారా రిమోట్ ఇ-ఓటింగ్ ద్వారా ఓటును వినియోగించుకోవచ్చును. సమావేశానికి ముందుగా రిమోట్ ఇ-ఓటింగ్ ద్వారా ఓటు వేసిన సభ్యులు వార్షిక సాధారణ సమావేశానికి హాజరు కావచ్చు కాని వార్షిక సాధారణ సమావేశంనందు ఓటు వేయుటకు అనుమతించబడరు.

ఇ-ఓటింగ్‌కు సంబంధించి ఏమైనా ఫిర్యాదులు ఉన్నట్లయితే ఫ్రీక్వెంట్లీ ఆస్క్‌డ్ క్వశ్చన్స్ (FAQs) మరియు హెల్ప్ సెక్షన్‌ను సంద్రర్శించవచ్చును. మరియు సిడిఎస్ఎల్ వారి వెబ్‌సైట్ అనగా https://evotingindia.comనందు ఇ-ఓటింగ్ లభ్యమగును. రిమోట్ ఇ-ఓటింగ్‌కు సంబంధించి ఫిర్యాదులు మరియు సలహాలకు ఈ క్రింది చిరునామాకు కనెక్ట్ కావచ్చును.

కంపెనీల చట్టం, 2013లోని సెక్షన్ 91ని పరిశీలిస్తూ కంపెనీలు (మేనేజ్‌మెంట్ & అడ్మినిస్ట్రేషన్) రూల్స్, 2014లోని రూల్ 10తో సెబి (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ & డిస్క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్, 2015లోని రెగ్యులేషన్ 42 ప్రకారము తెలియజేయడమేమనగా సభ్యుల యొక్క రిజిస్టరు మరియు షేర్ ట్రాన్స్‌ఫర్ పుస్తకములు 24 సెప్టెంబర్, 2016 శనివారము నుండి 30 సెప్టెంబర్, 2016 శుక్రవారము వరకు (రెండు రోజులు కలుపుకుని) **22వ వార్షిక సాధారణ సమావేశం** ప్రయోజనార్థం మూసివేయబడును. 13 ఆగష్టు, 2016న జరిగిన బోర్డు డైరెక్టర్ల సమావేశంలో ఈ తీర్మానములను నిర్ణయించడమైనది.

బోర్డు వారి ఆదేశానుసారము
వి. బాలసుబ్రమణ్యం
ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్
DIN: 06399503
ప్రదేశం: హైదరాబాద్
తేది: 07 సెప్టెంబర్, 2016

గమనిక : వార్షిక సాధారణ సమావేశానికి హాజరగుటకు అర్హత కలిగిన సభ్యుడు వారి తరపున ఒక ప్రతినిధి హాజరై అతని తరపున ఓటు వేయవచ్చును. అట్టి ప్రతినిధి కంపెనీ సభ్యులే కానక్కరలేదు. ప్రతినిధి యొక్క ఉత్తర్వును కంపెనీ యొక్క రిజిస్టర్ ఆఫీసునందు ఫారము పూర్తిగా నింపి సంతకం చేసి వార్షిక సాధారణ సమావేశం ప్రారంభమగుటకు 48 గంటలముందే చేరవలెను.

కేంద్ర ప్రజా పనుల శాఖ
ఇ-టెండర్లు కోరుతూ ప్రకటన

భారత రాష్ట్రపతి తరపున దిగువ పని కొరకు కాంపోజిట్ కేటగిరి–IV జాబితాలో వుండి సిపిడబ్ల్యుడికి చెందిన ఆమోదిత మరియు అర్హత గల కాంట్రాక్టర్ల నుండి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (ఇ), హైదరాబాద్ సెంట్రల్ ఎలక్ట్రికల్ డివిజన్–II, సి.పి.డబ్ల్యు.డి., హైదరాబాద్–500095. వారు ఆన్‌లైన్ ఐటమ్ రేట్ టెండర్లను కోరుతున్నారు. నిట్ నెం.78/EE(E)/HCED-II/2016-17, N/W: ఎస్‌విపి ఎన్‌పిఎ యొక్క సైట్–బి, హైదరాబాద్ వద్ద ఈత కొలను కొరకు పిడిజి ఓపెన్ వెల్ సబ్‌మర్సిబుల్ పంప్‌సెట్ & ప్యానెల్ బోర్డ్స్, ఇసిపిటి: రూ.7,88,935/-, బయానా: రూ.15,779/-, పని కాలపరిమితి:2 (రెండు) నెలలు. బిడ్ దాఖలు కొరకు ఆఖరి తేదీ & సమయం: 14-09-2016న మ.3.00గం.లు. నిట్ నెం.79/EE(E)/HCED-II/2016-17, N/W: O/o. కస్టమ్స్ కమిషనర్, సిఇ & ఎస్‌టి, హైదరాబాద్ నందు 7వ అంతస్తులో పన్నెండు గదులలో మాడ్యులార్ యాక్సెసరీస్ మరియు ఎల్ఇడి ఫిట్టింగ్స్‌తో ఎలక్ట్రికల్ వైరింగ్ పిడిజి. ఇసిపిటి: రూ.6,43,643/-, బయానా: రూ.12,873/-, పని కాలపరిమితి: 2 (రెండు) నెలలు. బిడ్ దాఖలు కొరకు ఆఖరి తేది & సమయం: 14-09-2016న మ.3.00గం.లు. టెండరు ఫారములు మరియు ఇతర వివరములు వెబ్‌సైట్ "www.tenderwizard.com/CPWD" (or) www.cpwd.gov.in నుండి పొందవచ్చును.

నాగార్జున అగ్రి-టెక్ లిమిటెడ్
CIN: L01119AP1987PLC007981
రిజిస్టర్డ్ ఆఫీస్ : 56, నాగార్జున హిల్స్, పంజాగుట్ట, హైదరాబాద్ - 500082.
E-mail Id : Natl@rediffmail.com, Website : nagarjunaagritechlimited.co.in

28వ వార్షిక సాధారణ సమావేశము యొక్క ప్రకటన, బుక్ క్లోజర్ మరియు రిమోట్ ఇ-ఓటింగ్ సమాచారం

ఈ నోటీసు ద్వారా తెలియజేయడమేమనగా :
1. కంపెనీ యొక్క 28వ వార్షిక సాధారణ సమావేశము (ఎజిఎం) 30 సెప్టెంబర్ 2016 శుక్రవారం ఉ. గం.11.30లకు కంపెనీ యొక్క రిజిస్టర్డ్ ఆఫీస్‌నందు జరుగును.
2. ఎజిఎం నోటీసు యొక్క ఎలక్ట్రానిక్ కాపీలు మరియు 2015–16 ఆర్థిక సంవత్సరపు రిపోర్టు, సభ్యులందరికీ కంపెనీ / డిపాజిటరీ పార్టిసిపెంట్స్ వద్ద రిజిస్టర్ అయిన వారి ఇ-మెయిల్ ఐడిలకు పంపడమైనది. ఇతర సభ్యులకు వారి రిజిస్టర్డ్ చిరునామాకు అనుమతించిన పద్ధతిలో భౌతిక కాపీలు కూడా పంపడమైనది.
3. షేర్ హోల్డింగ్ సభ్యులందరూ భౌతిక రూపంలో లేదా డి మెటీరియలైజ్డ్ రూపంలో కటాఫ్ తేది అనగా 24 సెప్టెంబర్ 2016 నాడు 28వ ఎజిఎం నోటీసులో తెలిపిన వ్యాపారపరమైన లావాదేవీలకు సంబంధించి సిడిఎస్ఎల్‌వారి ఎలక్ట్రానిక్ ఓటింగ్ సిస్టం ద్వారా వారి ఓటును ఎలక్ట్రానిక్ పద్ధతిలో వేయవచ్చును.

సభ్యులందరికీ తెలియజేయడమేమనగా ఎలక్ట్రానిక్ పద్ధతి ద్వారా అనగా ఓటింగ్ 27 సెప్టెంబర్, 2016 మంగళవారం ఉ.గం.9.00లనుండి ప్రారంభమై 29 సెప్టెంబర్ 2016 గురువారం సా. గం.5.00లకు (భారత కాలమానం ప్రకారం) ముగియును.
ఒకవేళ ఈ-ఓటింగ్ సభ్యులకు ఏవైనా ఫిర్యాదులు ఉన్నట్లయితే సిడిఎస్ఎల్‌వారి వెబ్‌సైట్ అనగా https://evotingindia.com లోని ఫ్రీక్వెంట్లీ ఆస్క్‌డ్ క్వశ్చన్స్ (FAQs) మరియు హెల్ప్ సెక్షన్‌లో లభ్యమయ్యే డౌన్‌లోడ్ సెక్షన్‌ను సంద్రర్శించవచ్చును.
సభ్యుల యొక్క రిజిస్టరు మరియు కంపెనీ యొక్క ఈక్విటీ షేర్లయొక్క షేర్ ట్రాన్స్‌ఫర్ పుస్తకములు 16 సెప్టెంబర్, 2016 నుండి 24 సెప్టెంబర్, 2016 (రెండు రోజులు కలుపుకొని) కంపెనీ యొక్క 28వ ఎజిఎం ప్రయోజనార్థం మూసివేయబడును.

సం/–
నాగార్జున అగ్రి-టెక్ లిమిటెడ్ కొరకు
డా. కె వి ఎల్ ఎన్ రాజు
మేనేజింగ్ డైరెక్టర్
ప్రదేశం: హైదరాబాద్
తేది: 08.09.2016